
# బలగం BALAGAM TV

BALAGAM TV DIGITAL NEWS PAPER | balagamtv100@gmail.com

హైదరాబాద్ గురువారం 02 అక్టోబర్ 2025 | www.balagamtv.com | పేజీలు 4






పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు

దసరా శుభాకాంక్షలు

పండుగ సందర్భంగా గురువారం పత్రిక కార్యాలయానికి సెలవు

శుక్రవారం సంచిక వెలువడదు.

పునఃదర్శనం శనివారం


## దేశ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం



- వ్యక్తిత్వ వికాసం ద్వారా దేశ నిర్మాణానికి పాటుపడే సంస్థ
- సంఘ్ పై ఎన్నో కుట్రలు జరిగినా ఎదుర్కొని నిలబడింది
- ప్రధానమంత్రి నరేంద్రమోదీ
- ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని

**బలగం టీవి, న్యూఢిల్లీ బ్యూరో**

రాష్ట్రీయస్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) మొదటి నుంచి దేశ నిర్మాణమనే ప్రధాన లక్ష్యంతోనే పనిచేస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ కొనియాడారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ధి ఉత్సవాల కార్యక్రమాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం హాజరయ్యారు. న్యూఢిల్లీలోని డాక్టర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్లో జరిగిన ఈ వేడుకలో ఆయన ప్రత్యేకంగా రూపొందించిన స్మారక నాణెం, పోస్టల్ స్టాంప్ను విడుదల చేశారు.

ప్రధాని మోదీ మాట్లాడుతూ విజయదశమి సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. విజయ దశమి అనే గొప్ప పండగను జరుపుకోబో తున్నామని.. అన్యాయంపై న్యాయం విజయం, అసత్యంపై సత్యం, చీకటిపై వెలుగు సాధించిన విషయంగా పేర్కొన్నారు. వందేళ్ల కిందట ఇంత గొప్ప పండుగ సందర్భంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్థాపన యాదృచ్ఛికం కాదన్నారు. ఇది వేల సంవత్సరాలుగా కొనసాగుతున్న సంప్రదాయం పునరుజ్జీవనం, ఆ యుగం సవాళ్లను ఎదుర్కోవడానికి ఎప్పటికప్పుడు కొత్త అవతారాల్లో జాతీయ చైతన్యం వ్యక్తమవుతుందని.. ఈ యుగంలో సంఘ్ శాశ్వతమైన జాతీయ చైతన్యం సద్గుణ అవతారమన్నారు. ఆర్ఎస్ఎస్ తన అద్భుతమన ప్రయాణాన్ని గుర్తు చేసుకుంటూ నేడు భారత ప్రభుత్వం ప్రత్యేకంగా పోస్టల్ స్టాంప్, స్మారక నాణేలను విడుదల చేసిందన్నారు. ఈ ఏడాది విజయదశమి నుంచి 2026 విజయదశమి వరకు సంఘ్ శతాబ్ధిని జరుపుకుంటుందని తెలిపారు. ఆర్ఎస్ఎస్ స్వచ్ఛంద సేవలకు శుభాకాంక్షలు తెలియజేసిన ఆయన, సంస్థ వ్యవస్థాపకుడు కేశవ్ బలీరామ్ హెడ్గేవార్కు నివాళులు అర్పించారు.

నాణెం ప్రత్యేకతను వివరిస్తూ, రూ.100 విలువ గల నాణెం ఒక వైపు జాతీయ చిహ్నం, మరో వైపు వరిద ముద్రలో సింహంతో కూడిన భరతమాత చిత్రంను చూపుతుంది. స్వతంత్ర భారతదేశ చరిత్రలో భరతమాత చిత్రం కరెన్సీపై కనిపించడం అని పేర్కొన్నారు. నాణెంపై నినాదం 'రాష్ట్రే స్వాహా, ఇదం రాష్ట్రాయ ఇదం న మమ' కూడా చూడవచ్చు.

సంఘ్ ప్రయాణాన్ని చర్చిస్తూ, ప్రధాన మంత్రి మోదీ సాధారణ ప్రజల సహకారంతో ఆర్ఎస్ఎస్ ఏ విధంగా అపూర్వమైన సేవలు అందిస్తోందో గుర్తుచేశారు. సంఘ్ శాఖలు వ్యక్తిత్వ వికాసానికి త్యాగపూరిత వేదికలని, స్వచ్ఛంద సేవకులు అహం నుంచి స్వయం వరకు వ్యక్తిత్వం అభివృద్ధి చేసుకునే అవకాశం పొందుతారని అన్నారు. అలాగే, స్వాతంత్ర్యం తర్వాత సంఘ్పై జరిగిన కుట్రలూ, నిరోధ ప్రయత్నాలను ప్రస్తావిస్తూ, సేవ మరియు దేశభక్తి అనేవి ఆర్ఎస్ఎస్ ప్రారంభం నుంచి ప్రధాన లక్ష్యమని అన్నారు.

సాధారణ ప్రజలంతా కలిసి వచ్చి అసాధారణమైన, అపూర్వమైన పని చేస్తారన్నారు. నేటికీ సంఘ్ శాఖల్లో వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన అందమైన ప్రక్రియను చూస్తున్నామన్నారు. సంఘ్ శాఖా మైదానం ఒక స్ఫూర్తిదాయకమైన భూమి, ఇక్కడ స్వచ్ఛంద సేవకుడు అహం నుంచి స్వయం వరకు ప్రయాణం ప్రారంభిస్తాడని.. సంఘ్ శాఖలు వ్యక్తిత్వ వికాసానికి త్యాగపూరిత వేదికలని పేర్కొన్నారు. సంఘ్పై జరిగిన కుట్రలను కూడా ప్రధాని మోదీ ప్రస్తావించారు. స్వాతంత్ర్యం తర్వాత సంఘ్ను అణిచివేయడానికి ఎలా ప్రయత్నాలు జరిగాయో మనం చూశామని.. ప్రధాన స్రవంతిలోకి రాకుండా నిరోధించడానికి లెక్కలేనన్ని కుట్రలు జరిగాయన్నారు. పరమ పూజ్య గురూజీని తప్పుడు కేసులో ఇరికించారని.. జైలుకు కూడా పంపారన్నారు. 'కొన్నిసార్లు నాలుక దంతాల కింద నొక్కినప్పుడు, అది నలిగిపోతుంది. కానీ, మనం దంతాలు విరగ్గొట్టకోము. ఎందుకంటే దంతాలు మనవే. నాలుక కూడా మనదే' అన్నారు. సంఘ్ ప్రారంభం నుంచి దేశభక్తి, సేవకు పర్యాయపదమని.. విభజన బాధ లక్షలాది కుటుంబాలను నిరాశ్రయులను చేసినప్పుడు, స్వచ్ఛంద సేవకులు శరణార్థులకు సేవ చేవారన్నారు.



## పండుగకు గ్యాస్ బాదుడు

**బలగం టీవి, న్యూఢిల్లీ బ్యూరో**

దసరా పండుగకు సామాన్యులకు బిగ్ షాక్ తగిలింది. ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ధర 2025 అక్టోబర్ ఒకటో తేదీన రూ.15 పెరిగింది. ఇది 19 కేజీల గ్యాస్ సిలిండర్ ధరపై వర్తిస్తుంది. అంటే కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర. అయితే వినియోగదారులకు భారీ ఉపశమనం ఏంటంటే డొమెస్టిక్ గ్యాస్ 14 కేజీల ధరపై ఎలాంటి మార్పు లేదు.

పబ్లిక్ సెక్టార్ ఆయిల్ కంపెనీలు బుధవారం కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ల ధరలను పెంచినట్లు ప్రకటించాయి. 19 కిలోల సిలిండర్ ధర రూ.15.50 చొప్పున పెరిగి, న్యూఢిల్లీ రిటైల్ ధర రూ.1,595.50కి చేరింది. ఏఎన్ఐ ప్రకారం, 14.2 కిలోల డొమెస్టిక్ ఎల్పీజీ సిలిండర్ల ధరల్లో ఎలాంటి మార్పు లేదు. ఈ ధర సవరణ ప్రపంచ ఎల్పీజీ రేట్లు, పంపిణీ ఖర్చులను పరిగణలోకి తీసుకుని చేయబడింది. వినియోగదారులు స్థానిక ధరలను పరిశీలించాలని సూచించారు, ఎందుకంటే ప్రాంతాలవారీగా ధరల్లో తేడా ఉండవచ్చు.

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ , భారత్ పెట్రోలియం, హిందుస్తాన్ పెట్రోలియం వంటి కంపెనీలు ప్రతి నెల మొదటి తేదీన ఏటీఎఫ్ , వంట వాయు ధరలను అంతర్జాతీయ సూచికలు, మారక ధరలను పరిగణించి సర్దుబాటు చేస్తాయి. పెట్రోల్, డీజిల్ ధరలు మార్చ్ 2024 తరువాత స్థిరంగా ఉన్నాయి. ప్రస్తుతం న్యూఢిల్లీలో పెట్రోల్ రూ.94.72, డీజిల్ రూ.87.62 వద్ద లభిస్తుంది.

## టీజీసెట్ 2025 నోటిఫికేషన్ విడుదల

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**




కాలేజీ లెక్చరర్లు, యూనివర్శిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా బోధించేందుకు అర్హత కల్పించే టిజిసెట్ 2025 నోటిఫికేషన్ను విడుదల అయ్యింది. అక్టోబర్ 10వ తేదీ నుంచి కాలేజీ లెక్చరర్లు, యూనివర్శిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా బోధించేందుకు అర్హత కల్పించే టిజిసెట్ 2025 నోటిఫికేషన్ను విడుదల అయ్యింది. అక్టోబర్ 10వ తేదీ నుంచి ఆన్లైన్ దరఖాస్తులను స్వీకరించనున్నారు. కంప్యూటర్ ఆధారిత (సిబిటి) విధానంలో డిసెంబర్ రెండోవారం నుంచి పరీక్షలు మొదలవుతాయి. పేపర్ 1లో 50 ప్రశ్నలు (100 మార్కులు), పేపర్ 2లో 100 ప్రశ్నలు (200 మార్కులు) ఉంటాయి. ఫీజులో కనీసం 55 శాతం మార్కులు ఉన్నవారు సెట్ రాసేందుకు అర్హులు.

## లోకల్ బాడీ ఎన్నికలు
# నా మొదటి ఛాలెంజ్

- మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసిపోవాలి
- పోలీస్ శాఖలో 17000 ఖాళీలు ఉన్నాయి
- ఆ నియామకాలు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటాం
- పింక్ బుక్ గురించి తెలియదు.. మాకు ఉన్నది ఖాకీ బుక్ మాత్రమే
- తెలంగాణ నూతన డీజీపీ శివధర్ రెడ్డి
- బాధ్యతల స్వీకరణ



**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

ఏ లక్ష్యంతో నియమించారో అందుకు అనుగుణంగా పనిచేస్తా.. నా మొదటి ఛాలెంజ్ లోకల్ బాడీ ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించడం.. అందుకోసం అన్నివిధాల సన్నద్ధం అవుతున్నాం అంటూ తెలంగాణ నూతన డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ)గా సీనియర్ ఐపీఎస్ అధికారి శివధర్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. రాష్ట్రానికి ఆరవ డీజీపీగా నియమితులైన ఆయన, బుధవారం ఉదయం లక్డీకాపూల్లోని డీజీపీ కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముందు ఆయన కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, పండితుల నుంచి ఆశీర్వచనం తీసుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ లోకల్ బాడీ ఎన్నికలు మాకు మొదటి ఛాలెంజ్. శాంతియుతంగా ఎన్నికలు పూర్తి చేయడానికి సన్నద్ధం అవుతున్నాం. పోలీస్ శాఖలో 17000 ఖాళీలు ఉన్నాయి. ఆ నియామకాలు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని శివధర్ రెడ్డి అన్నారు. బేసిక్ పోలీసింగ్తో సాంకేతికను ఉపయోగించుకుని మరింత సమర్థవంతంగా పని చేస్తామని చెప్పారు.

మావోయిస్టులు పొలిట్ బ్యూరో మల్లోజుల వేణు గోపాల్ ఇటీవల ఒక ప్రకటన రిలీజ్ చేశారు. బయటకు రావడానికి, ఆయుధాలు వదిలి పెట్టడానికి నిర్ణయం తీసుకున్నామని ప్రకటన రిలీజ్ చేశారు. జనరల్ సెక్రటరీ బసవరాజు ఉన్నప్పుడే ఆ నిర్ణయం జరిగిందని వేణుగోపాల్ ప్రకటనలో పేర్కొన్నారు. వేణుగోపాల్ ఇచిన స్టేట్మెంట్ జగన్ ఖండించారు. ప్రజా పోరాట పంథా సక్సెస్ అవల్లేదని మావోయిస్టులే అంటున్నారు. పోలీసులు వేధిస్తారని ఎలాంటి భయం లేకుండా, ఎలాంటి సంశయం లేకుండా మావోయిస్టులు జన జీవన స్రవంతిలోకి రావాలని విజ్ఞప్తి చేస్తున్నా. చాలామంది ఇప్పటికే పార్టీ నుండి బయటకు వస్తున్నారు. రీసెంట్ సెంట్రల్ కమిటీ మెంబర్ కవితక్క కూడా లొంగిపోయారు. మావోయిస్టుల తో మాకు ఇక్కడ సమస్య లేనప్పుడు వాళ్ళతో చర్చలు అనవసరమని డీజీపీ చెప్పారు.

సైబర్ సెక్యూరిటీ, ఈగల్ టీంలకు పూర్తి సహకారం ఉంటుంది. బేసిక్ పోలింగ్ అండ్ విజువల్ పోలీసింగ్ మానిటరింగ్ సిస్టమ్ ఇంప్రూవ్ చేస్తాం. మాకు ఉన్నదంతా ఖాకీ బుక్.. మాకు పింక్ బుక్ గురించి తెలియదంటూ డీజీపీ శివధర్ రెడ్డి కీలక కామెంట్స్ చేశారు. ఇతరుల వ్యక్తిత్వ హననానికి పాల్పడేలా సోషల్ మీడియా పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) శివధర్ రెడ్డి కలిశారు. డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో ముఖ్యమంత్రిని మర్యాద పూర్వకంగా కలిశారు.



## దగ్గు సిరప్ తాగి ఇద్దరు చిన్నారుల మృతి

- రాజస్థాన్లో కలకలం

**బలగం టీవి, న్యూఢిల్లీ బ్యూరో**





రాజస్థాన్లో కేసన్ ఫార్మా కంపెనీ తయారు చేసిన దగ్గు సిరప్ తాగిన ఇద్దరు చిన్నారులు మృతి చెందగా, మరికొందరు అనారోగ్యానికి గురయ్యారు. ఈ సంఘటనలతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమై, వివాదాస్పద సిరప్ పంపిణీపై తక్షణ నిషేధం విధించింది.

సికార్ జిల్లాకు చెందిన 5 ఏళ్ల నితీష్కు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యులు ఈ సిరప్ సూచించగా, తల్లిదండ్రులు ఇచ్చిన తర్వాత బాలుడు రాత్రికి రాత్రే మృతిచెందాడు. అలాగే సెప్టెంబర్ 22న మల్హా గ్రామానికి చెందిన 2 ఏళ్ల సామ్రాట్ జాతవ్ సిరప్ తాగిన తర్వాత స్పృహ కోల్పోయి మరణించాడు. అదే మందు వాడిన అతని సోదరి సాక్షి, కజిన్ విరాట్ వాంతులతో అస్వస్థతకు గురయ్యారు. అలాగే బయానాకు చెందిన 3 ఏళ్ల గగన్ కుమార్కు సిరప్ ఇచ్చిన తర్వాత ఆరోగ్య సమస్యలు రావడంతో బాలుడి తల్లి వైద్యుడిని నిలదీసింది. దానికి ప్రతిస్పందనగా హెల్త్ సెంటర్ డాక్టర్ తారాచంద్ యోగి సిరప్ తానే తాగి, అంబులెన్స్ డ్రైవర్కూ ఇచ్చాడు. అనంతరం ఇద్దరూ అపస్మారక స్థితికి చేరుకున్నారు. డాక్టర్ను కుటుంబ సభ్యులు ఎనిమిది గంటల తర్వాత కారులో అపస్మారకంగా పడి ఉన్న చోట గుర్తించి ఆస్పత్రికి తరలించారు. ఇదే సమయంలో, బన్స్వారా జిల్లాలో గత వారం రోజుల్లో ఐదేళ్ల లోపు ఎనిమిది మంది పిల్లలు ఇదే సిరప్ వాడిన తర్వాత అనారోగ్యానికి గురయ్యారని అధికారులు తెలిపారు.

ఈ సంఘటనల నేపథ్యంలో ప్రభుత్వం కేసన్ ఫార్మా కంపెనీ తయారు చేసిన 22 బ్యాచ్ల దగ్గు సిరప్ను నిషేధిస్తూ, డాక్టర్లు ఆ మందు సూచించవద్దని ఆదేశాలు జారీ చేసింది. అయితే ఈ ఏడాది జూలై నుంచి ఇప్పటివరకు 1.33 లక్షల బాటిళ్ల వివిధ జిల్లాలకు సరఫరా చేసినట్లు ఆరోగ్య శాఖ వెల్లడించింది.

## కేంద్ర ఉద్యోగులకు డీఏ 3% పెంపు




**బలగం టీవి, న్యూఢిల్లీ బ్యూరో**

ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులు, పెన్షనర్లకు శుభవార్త అందించింది. కేంద్ర మంత్రివర్గం ఆమోదంతో డియర్నెస్ అలవెన్స్ ను 3 శాతం పెంచింది. తాజా పెంపుతో డీఏ 55% నుంచి 58%కు పెరిగింది. జులై నుంచి ఈ పెంపు అమల్లోకి రానుంది. ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా దాదాపు కోటి మందికిపైగా ఉద్యోగులు, పెన్షనర్లకు లాభం చేకూరనుంది. సాధారణంగా కేంద్రం ఏడాదికి రెండుసార్లు జనవరి, జులైలో డీఏ సవరణ చేస్తుంది. అయితే అధికారికంగా ప్రకటనలు సాధారణంగా మార్చి, అక్టోబర్ నెలల్లో వెలువడుతున్నాయి. ఆలస్యమైనా, పెరిగిన డీఏని బకాయిలతో కలిపి చెల్లిస్తారు.

డీఏ సవరణలో ఆల్ ఇండియా కన్జూమర్ ప్రైస్ ఇండెక్స్ ఫర్ ఇండస్ట్రియల్ వర్కర్స్ ప్రధాన ప్రాతిపదికగా ఉపయోగించబడుతుంది. ఇది ద్రవ్యోల్బణాన్ని అంచనా వేయడానికి కీలక సూచిక. గమనించదగ్గ విషయం ఏమిటంటే, ఈ ఏడాది మార్చిలో కూడా కేంద్రం డీఏను 2 శాతం పెంచిన విషయం తెలిసిందే. కేంద్రం డీఏ పెంపు ప్రకటించిన నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తమ ఉద్యోగులకు డీఏ పెంచే అవకాశం ఉందని భావిస్తున్నారు.

## దేశంలో అత్యంత సంపన్న మహిళగా రోష్ని నాడార్

**బలగం టీవి, న్యూఢిల్లీ బ్యూరో**




హెచ్సీఎల్ టెక్నాలజీస్ ఛైర్పర్సన్ రోష్ని నాడార్ మల్హోత్రా మరోసారి తన ప్రత్యేకతను చాటుకున్నారు. భారతదేశంలో అత్యంత సంపన్న మహిళగా అగ్రస్థానంలో నిలవడమే కాకుండా, దేశంలోని టాప్ 10 కుబేరుల జాబితాలో అతి పిన్న వయస్కురాలిగా గుర్తింపు పొందారు.

ప్రముఖ సంస్థ ఎం3ఎం హురున్ ఇండియా విడుదల చేసిన 2025 సంపన్నుల జాబితాలో ఈ విషయం వెల్లడైంది. రోష్ని నాడార్ మల్హోత్రా సంపద విలువ రూ. 2.84 లక్షల కోట్లుగా అంచనా వేసినట్లు నివేదికలో పేర్కొన్నారు. మహిళా పారిశ్రామికవేత్తల కేటగిరీలో రోష్ని అగ్రస్థానంలో నిలవగా, దేశంలోని అత్యంత ధనవంతుల టాప్ 10 జాబితాలో అతి తక్కువ వయస్కురాలిగా నిలవడం విశేషం. టెక్నాలజీ రంగంలో తనదైన ముద్ర వేస్తూ ముందుకు సాగుతున్న రోష్ని, దేశంలోని యువ పారిశ్రామికవేత్తలకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

## మల్లికార్జున ఖర్గేకు అస్వస్థత

- పేస్మేకర్ను అమర్చిన వైద్యులు
- నిలకడగా ఆరోగ్యం



**బలగం టీవి, న్యూఢిల్లీ బ్యూరో**

ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే మంగళవారం రాత్రి బెంగళూరులోని ఎంఎస్ రామయ్య ఆస్పత్రిలో చేరిన విషయం తెలిసిందే. శ్వాస సంబంధ సమస్యలు, జ్వరంతో బాధపడుతున్న ఆయనకు గుండె వేగం తగ్గకుండా ఉండేందుకు పేస్మేకర్ ను అమర్చాలని వైద్యులు సూచించినట్లు ఆయన కుమారుడు ప్రియాంక్ ఖర్గే వెల్లడించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు. రేపు ఆస్పత్రి నుంచి డిశ్చార్జి చేసే అవకాశం ఉందన్నారు.

మంగళవారం పార్టీ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొన్న ఆయన.. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల నష్టంపై సమీక్ష నిర్వహించారు. వరద బాధితులకు పరిహారం కోసం ప్రధానికి లేఖ రాస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం ఆరోగ్య సమస్యలు తలెత్తాయి. దీంతో అప్రమత్తమైన సిబ్బంది ఆయనను ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం జనరల్ వార్డులో విశ్రాంతి తీసుకుంటున్న ఖర్గేను సీఎం సిద్దరామయ్య, డీసీఎం డీకే శివకుమార్లు పరామర్శించారు.

## వడ్డీ రేట్లపై ఆర్బీఐ కీలక నిర్ణయం..


**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

సామాన్యులు, రుణ గ్రహీతలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ద్రవ్య విధాన సమీక్షలో భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) కీలక నిర్ణయం తీసుకుంది. కీలకమైన రెపో రేటును ప్రస్తుతం ఉన్న 5.5 శాతంగానే యథాతథంగా కొనసాగిస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా బుధవారం ద్రవ్య విధాన కమిటీ (ఎంపీసీ) నిర్ణయాలను వెల్లడించారు. దీంతో ఇప్పట్లో గృహ, వాహన, ఇతర రుణాలపై వడ్డీ రేట్లు (ఈఎంఐలు) తగ్గే అవకాశం కనిపించడం లేదు. ద్రవ్య విధానంపై తటస్థ వైఖరినే కొనసాగించాలని కమిటీ నిర్ణయించినట్లు సంజయ్ మల్హోత్రా తెలిపారు. ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వడం, అదే సమయంలో ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచడం మధ్య సమతుల్యత సాధించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. "గతంలో తీసుకున్న విధానపరమైన నిర్ణయాల పూర్తి ప్రభావం స్పష్టంగా కనిపించే వరకు వేచి చూడటం సమంజసమని భావిస్తున్నాము" అని ఆయన వివరించారు. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి ఇప్పటికే 100 బేసిస్ పాయింట్ల మేర రెపో రేటును తగ్గించామని, ఆ ప్రయోజనాలు ఇంకా ఆర్థిక వ్యవస్థకు పూర్తిగా అందాల్సి ఉందని ఆయన గుర్తుచేశారు.

## ప్రభుత్వ ఉద్యోగుల పట్ల ప్రభుత్వానిది శీత కన్ను

- ఎమ్మెల్యే తన్నీరు హరీశ్రావు

**బలగం టీవి, సిద్దిపేట**



ప్రభుత్వ ఉద్యోగుల పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వానిది శీత కన్ను అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్రావు అన్నారు. ఉద్యోగులకు రావాల్సిన హక్కుల కోసం పోరాడుతున్న సంఘ నాయకులను ఎసిబి దాడులతో భయపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన, దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో ఐదు డిఎలు పెండింగ్లో ఉన్నాయని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగులతో పాటు, చిరు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను కూడా చిన్నచూపు చూస్తోందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం 3 శాతం డీఏను మంజూరు చేస్తూ తీపి కబురు చెప్పింది. కానీ రేవంత్ రెడ్డి మాత్రం తెలంగాణ ఉద్యోగులకు చేదు ఫలితాలను అందిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఐదు డిఏలు పెండింగ్లో ఉన్నాయి. ఎన్నికల ముందు పెండింగ్ లో ఉన్న రెండు డీఏలను తక్షణమే చెల్లిస్తాము అని అన్నారు. ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల అయిదు డీఏలు పెండింగ్లో ఉన్నాయి. ప్రభుత్వ ఉద్యోగుల పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వానిది శీత కన్ను. కమిషన్ల కోసం బడా కాంట్రాక్టర్లకు బిల్లులు విడుదల చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, చిరుద్యోగులు అంటే చిన్న చూపు అని హరీశ్రావు మండిపడ్డారు.

కెసిఆర్ హయాంలో 73% పిఆర్సి రెండు విడతల్లో అమలు చేసారని, కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందించలేదని ఆయన విమర్శించారు. పోలీసులకు ఇవ్వాల్సిన బకాయిలు కూడా చెల్లించకపోవడమే కాకుండా, కొత్తగా ఇచ్చిన వాహనాల్లో కనీసం డీజిల్ వేయలేని స్థితి ఏర్పడిందని ఎద్దేవా చేశారు. ఉద్యోగుల సమస్యలపై బిఆర్ఎస్ అండగా ఉంటుందని భరోసా ఇస్తూ, అవసరమైతే అసెంబ్లీని స్తంభింపజేస్తామని హరీశ్రావు హెచ్చరించారు.

మరోవైపు, ఆయన కేంద్రంపై కూడా మండిపడ్డారు. ఉత్తర భారత రైతులకు మద్దతు ఇస్తూ, దక్షిణ భారత రైతులను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. గోధుమలకు మద్దతు ధర పెంచి, వరికి పెంచకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. గోధుమలతో సమానంగా వరికి మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు.తెలంగాణ నుండి ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది బీజేపీ ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తెచ్చి వరికి మద్దతు ధర పెంచాలి. ఆరుగాలం కష్టపడే రైతు పట్ల ఎందుకు అంత వివక్ష. తెలంగాణలో మెజార్టీగా వరి పండుతుంది. దేశంలో అత్యధికంగా వరి పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ. అతి ఎక్కువ నష్టం తెలంగాణకే జరుగుతున్నది. క్వింటాల్కు రూ. 220 నష్టం జరుగుతుంది. ఎకరానికి 30 క్వింటాల్స్ పండితే ఎకరానికి రూ. 7000లు తెలంగాణ రైతులు నష్టపోతున్నారు. గోధుమలకు ఇచ్చినట్టు వరికి కూడా మద్దతు ధర సమానంగా ఇస్తే తెలంగాణలో రైతులకు ఎకరానికి రూ. 7000లు లాభం జరుగుతుంది అన్నారు.

## అమెరికాలో షట్డౌన్



**బలగం టీవి, న్యూఢిల్లీ బ్యూరో**

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సర్కార్ మరోసారి షట్డౌన్ పరిస్థితిని ఎదుర్కొంటోంది. గత ఆరేళ్లలో ఇదే తొలిసారి ఇలాంటి అనిశ్చితి నెలకొంది. బుధవారం గడువులోగా కాంగ్రెస్తో ఒప్పందం కుదరకపోవడంతో ప్రభుత్వ కార్యకలాపాలు నిలిచిపోయాయి. వ్యయ బిల్లు ఆమోదంపై ప్రతినిధి సభ సభ్యులు ఏకాభిప్రాయానికి రాలేకపోవడంతో అమెరికా ప్రభుత్వం పాక్షికంగా షట్డౌన్ అయింది. ప్రభుత్వ సేవలను కొనసాగించడానికి వ్యయ బిల్లును ఆమోదించడం తప్పనిసరి కావడంతో చివరి నిమిషం వరకూ ప్రయత్నాలు జరిగాయి. కానీ డెమొక్రాట్ల ప్రతిపాదనలను రిపబ్లికన్లు, రిపబ్లికన్ల ప్రతిపాదనలను డెమొక్రాట్లు తోసిపుచ్చడంతో షట్డౌన్ అనివార్య మైంది. 1980వ సంవత్సరం నుంచి ఇప్పటి వరకూ అమెరికా ప్రభుత్వం పదిహేను సార్లు పాక్షికంగా షట్డౌన్ అయింది. అయితే వాటితో పోలిస్తే ఇప్పటి షట్డౌన్ తీవ్ర నష్టాన్ని కలిగించే అవకాశం ఉంది.

దాదాపు 7.5 లక్షల ఫెడరల్ ఉద్యోగుల భవితవ్యం చిక్కుల్లో పడింది. వీరిలో కొందరిని తొలగించే అవకాశం ఉందని సమాచారం. ప్రతీకార చర్యలకు దిగుతానని ట్రంప్ హెచ్చరించడం మరింత ఆందోళన కలిగించింది. అయితే సైన్యం, ట్రాఫిక్ కంట్రోల్, మెడికేర్ వంటి అత్యవసర సేవలు మాత్రం కొనసాగుతున్నాయి.

డెమొక్రాట్లు ఆరోగ్య సంరక్షణ నిధుల విడుదల, బీమా ప్రీమియాల పెంపు నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నారు. రిపబ్లికన్లు మాత్రం ట్రంప్ వెనక్కి తగ్గరాదని పట్టుబడుతున్నారు.అమెరికా చరిత్రలో ఇది 15వ షట్డౌన్. ట్రంప్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇది మూడోసారి. ఆయన మొదటి టర్మ్లో 2018–19లో దాదాపు 35 రోజులు సుదీర్ఘమైన షట్డౌన్ కొనసాగిన విషయం గుర్తుచేసుకోవాలి.నిపుణులు ఈ పరిణామాలు అమెరికా ఆర్థిక పరిస్థితిపై ప్రతికూల ప్రభావం చూపవచ్చని హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వంపై ఆధారపడే సేవలు, చెల్లింపులు నిలిచిపోవడంతో సాధారణ ప్రజలు గందరగోళంలోకి నెట్టబడుతున్నారు.

## 13 నుంచి ప్రయివేటు కాలేజీల నిరవధిక సమ్మె

- ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య ఛైర్మెన్ రమేష్బాబు

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

'రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు రూ.పది వేల కోట్లున్నాయి. వాటిలో టోకెన్లు ఇచ్చిన నిధులు రూ.1,200 కోట్ల వరకు ఉన్నాయి. దసరా నాటికి రూ.600 కోట్లు, మిగిలిన రూ.600 కోట్లు దీపావళి నాటికి ఇస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. బుధవారం రూ.200 కోట్లు మాత్రమే కాలేజీ యాజామాన్యాలకు ప్రభుత్వం విడుదల చేసింది. దసరాకు ఇస్తామన్న రూ.400 కోట్లు, దీపావళి నాటికి ఇస్తామన్న రూ.600 కోట్లు కలిపి రూ.వెయ్యి కోట్లు ఈనెల 12వ తేదీ నాటికి విడుదల చేయాలి. లేదంటే ఈనెల 13 నుంచి రాష్ట్రంలోని ప్రయి వేటు ఇంజినీరింగ్, వృత్తి విద్యా కాలేజీలు నిరవధిక సమ్మె చేపడతాం. తరగతుల బంద్ పాటిస్తాం'అని ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య (ఫాతి) ఛైర్మెన్ నిమ్మటూరి రమేష్బాబు ప్రకటించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం దసరా నాటికి రూ.600 కోట్లు విడుదల చేయకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు అత్యవసర సమావేశాన్ని బుధవారం నిర్వహించాయి. అనంతరం ఫాతి ఛైర్మెన్ నిమ్మటూరి రమేష్బాబు, సెక్రెటరీ జనరల్ రవికుమార్ మీడియాతో మాట్లాడు తూ రూ.200 కోట్లే విడుదల చేసినందుకు బాధ ఉన్నా ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పారు. మిగిలిన రూ.వెయ్యి కోట్లు ఎప్పుడిస్తారో, ఎలా చెల్లిస్తారో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 13 నుంచి 18 వరకు ఫాతి ఆధ్వర్యంలో వారంరోజులపాటు నిరసన, సత్యాగ్రహ దీక్షలను చేపడతామని వివరించారు.



## మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాతృమూర్తికి కేటీఆర్ సంతాపం

బలగం టీవీ, హైదరాబాద్

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాతృమూర్తి చర్లకోల లక్ష్మమ్మ మరణించడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ విషాద సందర్భంలో లక్ష్మారెడ్డికి, వారి కుటుంబ సభ్యులందరికీ కేటీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. లక్ష్మమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు.

## రిజర్వేషన్ల బిల్లు ఆమోదం తర్వాతే ఎన్నికలు పెట్టాలి

- ఎమ్మెల్సీ కవిత

బలగం టీవీ, హైదరాబాద్



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీకి అసలు చిత్తశుద్ధి లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట కవిత తీవ్రంగా విమర్శించారు. బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో బుధవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ, "రెండు నెలలు ఆగి బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే నష్టమేంటి?" అని ప్రశ్నించారు. తమ పోరాటం మొత్తం బీసీ రిజర్వేషన్ల కోసమేనని స్పష్టం చేశారు. ఈ అంశంపై బీఆర్ఎస్ పార్టీ సీరియస్‌గా కార్యాచరణ చేపట్టాలని సూచించారు.

తనకు బీఆర్ఎస్ పార్టీతో ఎటువంటి సంబంధం లేదని కవిత స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్యలను ఆమె తప్పుబట్టారు. "ఎవరూ పోటీ చేయకూడదని, ఎన్నికలు రద్దవుతాయని ఈటల వ్యాఖ్యలు కోర్టులను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయి" అని ఆమె అన్నారు. జాగృతి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు చింతమడక నుంచి లండన్ వరకు ఘనంగా నిర్వహించారని కవిత తెలిపారు. ఎన్నడూ "జై తెలంగాణ" అనని సీఎం రేవంత్ రెడ్డి, తాజాగా బతుకమ్మ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనడం ఆహ్వానించదగిన విషయమని వ్యాఖ్యానించారు. గిన్నిస్ బుక్ రికార్డు కోసం కాకుండా, తెలంగాణ అస్తిత్వాన్ని చాటేందుకే బతుకమ్మ సంబురాలను ప్రారంభించినవారు కేసీఆర్ అని కొనియాడారు.

## ఒడిశా ఎస్సై నియామకాల్లో భారీ స్కాం..

- 150 మంది అభ్యర్థుల అరెస్ట్

బలగం టీవీ, హైదరాబాద్

ఒడిశా పోలీసు సబ్ ఇన్ స్పెక్టర్ ఉద్యోగాల నియామకాల్లో భారీ స్కాం వెలుగులోకి వెచ్చింది. రిక్రూట్‌మెంట్ ప్రక్రియలో పరీక్షలు నిర్వహించే ఏజెన్సీ అక్రమాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. 150 మందికి పైగా అభ్యర్థులను అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళితే.. ఒడిశా సబ్-ఇన్‌స్పెక్టర్ నియామక పరీక్షలో భారీ మోసాన్ని బెర్హంపూర్ పోలీసులు బయటపెట్టారు. ఎస్సై నియామక పరీక్ష నిర్వహించే బాధ్యత తీసుకున్న ఓ ప్రైవేట్ సంస్థ స్కాం కు పాల్పడినట్లు గుర్తించారు. నియామకాల్లో అవకతవలకు పాల్పడేందుకు తరలిస్తున్న ట్లు ఆరోపణలు రావడంతో ఈ స్కాంతో సంబంధమున్న 150మందికి పైగా అభ్యర్థులను అరెస్ట్ చేశారు. పరీక్షల్లో మోసాలకు పాల్పడే వ్యూహంలో భాగంగా హైదరాబాద్‌కు తీసుకెళ్తుండగా 150 మందికి పైగా అభ్యర్థులను బెర్హంపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు.

## ట్యాంక్ శుభ్రం చేస్తూ ముగ్గురు కార్మికులు మృతి

బలగం టీవీ, హైదరాబాద్



డ్రైనేజ్ మరియు వ్యర్థాల ట్యాంకులు శుభ్రం చేసే సమయంలో విషవాయువుల వల్ల కార్మికులు ప్రాణాలు కోల్పోవడం వరుసగా జరుగుతోంది. తాజాగా అలాంటి దారుణ ఘటన కేరళలోని కట్టప్పనలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి: కట్టప్పనలోని ఓ ఆరెంజ్ హెూటల్ వ్యర్థాల ట్యాంక్ శుభ్రం చేస్తుండగా తమిళనాడుకు చెందిన ముగ్గురు కార్మికులు విషవాయువుల మోతకు ఊపిరాడక మృతిచెందారు. మృతులను కుంబంకు చెందిన జయరామన్, గూడలూరుకు చెందిన సుందర పాండియన్, మైఖేల్గా గుర్తించారు. మొదట ఒకరు మ్యాన్‌హెూల్‌లోకి దిగి శుభ్రపరిచే పనులు చేపట్టగా, లోపల చిక్కుకుపోయారు. అతన్ని రక్షించేందుకు మరో ఇద్దరు వెళ్లగా, వారు కూడా చిక్కుకుపోయారు. ట్యాంక్ లోపల ఆక్సిజన్ లేకపోవడం వల్ల ముగ్గురూ మృతి చెందినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ప్రస్తుతం మృతదేహాలను వెలికితీసే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని సమాచారం.

## ఉద్యోగాలను అడిగే స్థాయి నుంచి.. ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి..

- కేటీఆర్ స్ఫూర్తితో బోరబండ యువకుల 'డాక్టర్ గార్డ్' కంపెనీ ఏర్పాటు
- యువకుల కోరిక మేరకు కంపెనీ కార్యాలయాన్ని సందర్శించిన కేటీఆర్
- తెలంగాణ భవన్‌కు వాటర్ ప్రూఫింగ్ పనులు అప్పగించి, యువతకు అండగా ఉంటామని భరోసా
- యువకులు స్థాపించిన కంపెనీ విజయం సాధించాలని అభిలాషించిన కేటీఆర్

బలగం టీవీ, హైదరాబాద్



తెలంగాణ యువతరాన్ని ఎప్పుడూ స్ఫూర్తి నింపడంలో ముందుండే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాటలు మరోసారి నిజమయ్యాయి. 'ఉద్యోగాలు అడిగే వారుగా కాదు, ఉద్యోగాలు ఇచ్చే వారిగా ఉండాలి' అని కేటీఆర్ ఇచ్చిన పిలుపుతో స్ఫూర్తి పొందిన బోరబండకు చెందిన తొమ్మిది మంది యువకులు కలిసి 'డాక్టర్ గార్డ్' పేరుతో వాటర్‌ప్రూఫ్ సొల్యూషన్స్ కంపెనీని ప్రారంభించారు.

యువ మిత్రులు ప్రారంభించిన కంపెనీ ప్రాంగణాన్ని వారి కోరిక మేరకు కేటీఆర్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా యువకులతో మాట్లాడిన కేటీఆర్.. ఉద్యోగాలు అడగడం కాకుండా, పది మందికి ఉపాధి కల్పించాలన్న గొప్ప లక్ష్యంతో వీరు ఈ కంపెనీని ప్రారంభించడం అభినందనీయమన్నారు. జేఎన్‌టీయూ ప్రసంగంలో కేటీఆర్ చెప్పిన మాటల స్ఫూర్తితోనే కంపెనీని ఏర్పాటు చేసినట్లు 'డాక్టర్ గార్డ్' బృందం తెలిపింది. పుట్టి పెరిగింది హైదరాబాద్‌లోనే అయినప్పటికీ, తమ కళ్లపై తాము నిలబడాలనే లక్ష్యంతో కంపెనీని స్థాపించినట్లు యువకులు తెలిపారు. ప్రస్తుతం తమ కంపెనీలో 30 మందికి పైగా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని, రానున్న ఒక సంవత్సరంలో ఈ సంఖ్యను వెయ్యికి పైగా తీసుకపోయే లక్ష్యంతో పనిచేస్తున్నామని వారు కేటీఆర్‌కు వివరించారు. తమ వాటర్‌ప్రూఫ్ సొల్యూషన్స్‌లో ప్రస్తుతం ఉన్న పద్ధతులకు మరింత ఆధునికతను, టెక్నాలజీని జోడించి ముందుకు తీసుకువచ్చినట్లు యువకులు కేటీఆర్‌కు తెలిపారు.

కంపెనీ కార్యాలయాన్ని సందర్శించిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఈ బృందంలోని సోదరుడు ఇమ్రోజ్ సోషల్ మీడియా ద్వారా మెసేజ్ పంపి, కేటీఆర్ ఇచ్చిన స్ఫూర్తితోనే తాము కంపెనీని ప్రారంభించామని, తాము సాధించిన చిన్నపాటి కార్యకలాపాలను సందర్శించి తమకు మరింత స్ఫూర్తిని ఇవ్వాలని కోరిన విషయాన్ని కేటీఆర్ గుర్తు చేశారు. యువకుల ప్రయత్నం పట్ల సంతోషం వ్యక్తం చేసిన కేటీఆర్, తమ కంపెనీకి మొదటి కస్టమర్‌గా తానే ఉంటానని సంసిద్ధత వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌కు సంబంధించిన వాటర్‌ప్రూఫ్ పనులను వారికి అప్పగించారు. 24 ఏళ్ల లోపు వయసున్న ఈ మిత్ర బృందం ఎలాంటి నిరుత్సాహం లేకుండా తమ ఆలోచన పట్ల గొప్ప స్ఫూర్తితో ముందుకు పోతున్నారని కేటీఆర్ ప్రశంసించారు. ఎలాంటి ఆర్థిక పెట్టుబడి, కుటుంబ నేపథ్యం లేకున్నా మిత్ర బృందంతో కలిసి ఏషియన్ పెయింట్స్ పెట్టి విజయం సాధించిన స్ఫూర్తిని తాము తీసుకున్నామని యువకులు చెప్పడం అభినందనీయమన్నారు. మంచి మనసుతో, చిత్తశుద్ధితో ఏది ప్రారంభించినా అద్భుతమైన విజయం సాధిస్తుందని, సమాజంలోని అందరి అండ, ఆశీర్వాదం లభిస్తుందన్న విశ్వాసం తనకు ఉందని కేటీఆర్ తెలిపారు. 'డాక్టర్ గార్డ్' భవిష్యత్తులో అద్భుతమైన విజయం సాధిస్తుందని ఆకాంక్షించారు. ఈ మిత్ర బృందం ప్రయత్నాన్ని చూసి మరింత మంది యువత ముందుకు రావాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. తమ కార్యాలయానికి విచ్చేసిన కేటీఆర్‌కి 'డాక్టర్ గార్డ్' బృందం ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపి, ఆయన స్ఫూర్తితో మరిన్ని విజయాలు సాధిస్తామన్నారు.

## రక్షణరంగంలో పరిశోధన, అభివృద్ధికి బలోపేతం

- రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

బలగం టీవీ, న్యూఢిల్లీ



భారత రక్షణరంగంలో పరిశోధన, అభివృద్ధిని మరింత బలోపేతం చేయడానికి వినూత్న వ్యవస్థను వృద్ధి చేస్తామని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. 'డిఫెన్స్ అకౌంట్స్ డిపార్ట్‌మెంట్' 278వ ఆవిర్భావ దినోత్సవంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.

ప్రస్తుత యుద్ధాల్లో ఆధునిక సాంకేతికత వినియోగం విస్తరించిందని, ఇది ఆందోళన కలిగించే అంశమని అన్నారు. కొత్తగా వస్తున్న సాంకేతికతలు ఎన్నో ఏళ్లుగా జరిగిన పరిశోధన, అభివృద్ధి ఆధారంగా రూపుదిద్దుకున్నవని, అలాంటి టెక్నాలజీలను మనం కూడా అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. మన చుట్టూ పరిస్థితులు మారుతున్నాయని, భద్రతా అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో రక్షణ బడ్జెట్ కూడా ఏటా పెరుగుతోందని తెలిపారు. బడ్జెట్ పెరుగుదలతో దాన్ని తెలివిగా వినియోగించాల్సిన బాధ్యత రెట్టింపైందని వ్యాఖ్యానించారు. రక్షణరంగంలో సాంకేతిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. దేశ రక్షణ వ్యవస్థను బలోపేతం చేసేందుకు నిధులను పెంచుతున్నామని ఆయన తెలిపారు.



## మద్యం లోడుతో వెళ్తున్న డీసీఎం వాహనానికి అగ్నిప్రమాదం

బలగం టీవీ, హైదరాబాద్

నగరంలోని హబ్సిగూడలో మద్యం లోడుతో వెళ్తున్న డీసీఎం వాహనంలో గురువారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. వాహనం నడుస్తుండగా మంటలు చెలరేగడంతో అప్రమత్తమైన డ్రైవర్ వెంటనే వాహనాన్ని నిలిపివేశాడు. స్థానికులు తక్షణమే స్పందించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ప్రమాదంలో పలు మద్యం సీసాలు పాక్షికంగా కాలిపోయాయి. మంటల ప్రభావంతో సీసాలు చెల్లాచెదురుగా రోడ్డుపై పడిపోవడంతో వాటిని సేకరించేందుకు స్థానికులు ఎగబడ్డారు. ఈ విషయం తెలిసి చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు సంఘటనా స్థలానికి చేరుకోవడంతో అక్కడ గందరగోళ వాతావరణం నెలకొంది.

## ప్రేమికురాలిని హత్య చేసి.. తాను ఆత్మహత్య చేసుకున్న యువకుడు

బలగం టీవీ, కాకినాడ



ఏపీ కాకినాడ జిల్లాలోని గొల్లప్రోలు మండలంలో మంగళవారం అర్ధరాత్రి ఘోర ఘటన చోటుచేసుకుంది. ప్రేమించిన బాలికను దారుణంగా హతమార్చిన ఓ యువకుడు, అనంతరం తాను కూడా ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

పోలీసుల వివరాల ప్రకారం.. గొల్లప్రోలు మండలానికి చెందిన ఓ బాలిక, అదే గ్రామానికి చెందిన అశోక్ కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. మంగళవారం అర్ధరాత్రి అశోక్ ఆ బాలికను పనసపాడులోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం వద్దకు తీసుకెళ్లాడు. వెంట తెచ్చుకున్న బ్లేడ్‌తో బాలిక గొంతుకోసి హతమార్చాడు. తరువాత వేట్లపాలెం సమీపంలో రైలు కింద పడి అశోక్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనపై బాధితురాలి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లాలో
# రెండు విడతల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు..

- **రెండు, మూడో విడతలో పంచాయతీ ఎన్నికలు..**
- **షెడ్యూల్ విడుదల**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల**

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు రెండు విడతల్లో, గ్రామపంచాయతీ ఎన్నికలు రెండు, మూడో విడతలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ హరిత ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లాలో మొత్తం ఎంపీటీసీ 123 స్థానాలు ఉండగా, జడ్పీటీసీ 12 స్థానాలు ఉన్నాయని వెల్లడించారు. ఆయా ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్, వార్డ్ సభ్యుల స్థానాలకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికలు నిర్వహించనున్నామని పేర్కొన్నారు. మొత్తం 260 జీపీలు, 2268 వార్డులు ఉన్నాయని వెల్లడించారు.



**మొదటి విడతలో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలు**

బోయినపల్లి 11 స్థానాలు, 60 పోలింగ్ కేంద్రాలు

చందుర్తి 10 స్థానాలు, 54 పోలింగ్ కేంద్రాలు

రుద్రంగి 5 స్థానాలు, 27 పోలింగ్ కేంద్రాలు

వేములవాడ అర్బన్ 6 స్థానాలు, 36 పోలింగ్ కేంద్రాలు

వేములవాడ రూరల్ 7 స్థానాలు, 40 పోలింగ్ కేంద్రాలు

కోనరావుపేట 12 స్థానాలు, 70 పోలింగ్ కేంద్రాలు

ఇల్లంతకుంట 14 స్థానాలు, 90 పోలింగ్ కేంద్రాలు

మొత్తం 65 స్థానాలు, 377 వార్డులు/ పోలింగ్ కేంద్రాలు

**రెండో విడతలో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలు**

తంగళ్ళపల్లి 14 స్థానాలు, 77 పోలింగ్ కేంద్రాలు

ఎల్లారెడ్డిపేట 13 స్థానాలు, 85 పోలింగ్ కేంద్రాలు

వీర్నపల్లి 5 స్థానాలు, 26 పోలింగ్ కేంద్రాలు

ముస్తాబాద్ 13 స్థానాలు, 75 పోలింగ్ కేంద్రాలు

గంభీరావుపేట 13 స్థానాలు, 69 పోలింగ్ కేంద్రాలు

మొత్తం 58 స్థానాలు, 332 వార్డులు/ పోలింగ్ కేంద్రాలు

**రెండో విడతలో నిర్వహించనున్న జీపీ స్థానాలు**

గంభీరావుపేట జీపీలు 22, వార్డులు/ పోలింగ్ కేంద్రాలు 202

ముస్తాబాద్ జీపీలు 22, వార్డులు/ పోలింగ్ కేంద్రాలు 202

తంగళ్ళపల్లి జీపీలు 30, వార్డులు/ పోలింగ్ కేంద్రాలు 252

ఇల్లంతకుంట జీపీలు 35, వార్డులు/ పోలింగ్ కేంద్రాలు 294

కొనరావుపేట జీపీలు 28, వార్డులు/ పోలింగ్ కేంద్రాలు 238

మొత్తం 137 జీపీలు, 1188 వార్డులు/ పోలింగ్ కేంద్రాలు

**మూడో విడత లో నిర్వహించనున్న జీపీ స్థానాలు**

వేములవాడ అర్బన్ జీపీలు 11, వార్డులు/ పోలింగ్ కేంద్రాలు 104

రుద్రంగి జీపీలు 10, వార్డులు/ పోలింగ్ కేంద్రాలు 86

చందుర్తి జీపీలు 19, వార్డులు/ పోలింగ్ కేంద్రాలు 174

వేములవాడ రూరల్ జీపీలు 17, వార్డులు/ పోలింగ్ కేంద్రాలు 146

బోయినపల్లి జీపీలు 23, వార్డులు/ పోలింగ్ కేంద్రాలు 212

వీర్నపల్లి జీపీలు 17, వార్డులు/ పోలింగ్ కేంద్రాలు 132

ఎల్లారెడ్డిపేట జీపీలు 26, వార్డులు/ పోలింగ్ కేంద్రాలు 226

మొత్తం 123 జీపీలు, 1080 వార్డులు/ పోలింగ్ కేంద్రాలు

# విజయదశమి అందరికి విజయాలు చేకూర్చాలి..

- **జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు, సిబ్బందికి విజయదశమి శుభాకాంక్షలు**
- **జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే**
- **జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయుధ, వాహన పూజలు**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల**

విజయదశమి పండుగ ప్రజలకు అన్ని రంగాలలో విజయం చేకూర్చాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలోని ఆర్ముడు రిజర్వ్ విభాగంలో ఆయుధ పూజ, వాహన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ దుర్గా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయదశమి పర్వదినోత్సవం అందరికి సుఖ సంతోషాలు కలిగించాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా జిల్లా ప్రజలకు మరియు



పోలీస్ అధికారులకు సిబ్బందికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమాలలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్.ఐ లుమధుకర్, యాదగిరి, సి.ఐ లు కృష్ణ, నాగేశ్వరావు, మధుకర్, శ్రీనివాస్, ఆర్.ఎస్.ఐ లు, ఎస్.ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

# నిష్పక్షపాతంగా ఎన్నికలు విధులు నిర్వర్తించాలి..



- **కలెక్టర్ హరిత**
- **స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యం లో అధికారులకు ఎంసీసీపై శిక్షణ**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికారులు నిస్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ హరిత ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల అయిన నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్( ఎంసీసీ)పై వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీఓలు, ఎంపీఓలకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ హరిత హాజరై మాట్లాడుతూ.. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తరువాత ఎలాంటి రాజకీయ పార్టీల కార్యక్రమాల్లో అధికారులు, సిబ్బంది పాల్గొన కూడదని స్పష్టం చేశారు. విధుల్లో భాగంగా ఎఫ్ఎస్, ఎస్ఎస్టీ లు సీజ్ చేసినప్పుడు తప్పనిసరిగా వీడియో పుటేజ్ తీసుకోవాలని, ఏ మాత్రం నిర్లక్షం ప్రదర్శించవద్దని సూచించారు.

ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తరువాత రూ. 50 వేల కంటే ఎక్కువ డబ్బు తరలిస్తే పట్టుకొని, వీడియో తీసి పంచనామా చేయాలని, అనంతరం పట్టుకున్న డబ్బుకు సంబంధించి రసీదు అందజేయాలని సూచించారు. ఎన్నికల ప్రచారం, ర్యాలీలకు అనుమతి ఇవ్వడం, వాటిని పరిశీలించడంపై వివరించారు. ఆయా మండలాల నోడల్ ఆఫీసర్లు తమ నివేదికను ప్రతి రోజు పంపించాల్సి ఉంటుందని తెలిపారు. ఎంసీసీ నోడల్ ఆఫీసర్ గా డీఆర్డీఓ శేషాద్రి నియమించారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో జిల్లా సరిహద్దుల వద్ద చెక్ పోస్టులు ఉంటాయని తెలిపారు. ఈ సమావేశంలో వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, డీపీఓ షర్ఫుద్దీన్, ఎన్నికల మాస్టర్ ట్రైనర్ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి..

- **జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.హరిత**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల**

స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఎం.హరిత కోరారు.మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన సందేహాలకు అధికారులు సమాధానం ఇచ్చారు.




కలెక్టర్, ఎన్నికల అధికారి మాట్లాడారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని నిక్కచ్చిగా, పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ర్యాలీలు, సభలు, ప్రచారాలు నిబంధనల ప్రకారం, ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి నిర్వహించుకోవాలని కోరారు. మన జిల్లాలో రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు, రెండు, మూడో విడతలో గ్రామ పంచాయితీ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో హెల్ప్ లైన్, ఫిర్యాదుల కేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, జడ్పీ డిప్యూటీ సీఈఓ గీత, డీపీఓ షర్ఫుద్దీన్, ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు పరిశీలన

**బలగం టీవీ, పెద్దపల్లి**

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లా అధికారులు కావలసిన ఏర్పాట్లు సక్రమంగా చేయాలని ఆదేశించారు. పెద్దపల్లి మండలంలోని పెద్దబొంకూర్‌లోని మదర్ థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూమ్ పరిస్థితిని బుధవారం సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్శనలో కలెక్టర్ అధికారులు, అవసరమైన ఏర్పాట్లలో ఎలాంటి లోటు లేకుండా చూడమని, ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే ప్రభుత్వ మార్గదర్శకాలు మరియు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు.పెద్దపల్లి ఆర్ డీవో బొద్దుల గంగయ్య, పెద్దపల్లి జోన్ డీసీపీ కరుణాకర్, ఏసీపీ గజ్జి కృష్ణయాదవ్, తహసీల్దార్ దండిగ రాజయ్య యాదవ్, ఎంపీడీవో కొప్పుల శ్రీనివాస్, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి. శ్రీనివాస్, ఏవో పవన్ కుమార్, పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షుడు దేవరనేని నిశాంత్ రావు తదితరులు పాల్గొన్నారు.



## దుర్గామాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

- **ఎమ్మెల్యే విజయ రమణారావు**

**బలగం టీవీ, హైదరాబాద్**

ప్రజలంతా దుర్గామాత ఆశీస్సులతో సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా ఉండాలని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆకాంక్షించారు. మంగళవారం ఆయన కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పాండవుల గుట్ట సమీపంలో గల జగత్ మహా మునీశ్వర స్వామి ఆలయంలో వీరబ్రహ్మేంద్ర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత ఉత్సవ విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. గ్రామాల ఉత్సవ కమిటీలు ఎమ్మెల్యే విజయ రమణారావును శాలువాలతో సత్కరించగా, అనంతరం పాండవుల గుట్ట సమీపంలో నిర్మాణంలో ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద వాటర్ ప్లాంట్ కోసం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గాజన వేన సదయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, అలాగే మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, మార్కెట్ డైరెక్టర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా అసిస్టెంట్ ఆడిట్ అధికారిగా అఖిల్‌రెడ్డి

**బలగం టీవీ, పెద్దపల్లి**

పెద్దపల్లి జిల్లా అసిస్టెంట్ ఆడిట్ అధికారిగా అగుమామిడి అఖిల్‌రెడ్డి నియమితులయ్యారు. బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ కోయ శ్రీహర్షను మర్యాదపూర్వకంగా కలిసిన అనంతరం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల విడుదలైన గ్రూప్-1 ఫలితాలలో రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామానికి చెందిన అఖిల్‌రెడ్డి 475.5 మార్కులతో 176వ ర్యాంక్ సాధించి ఈ పదవికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీహర్ష అఖిల్‌రెడ్డిని అభినందించారు.



# నఖ్వీపై బీసీసీఐ ఆగ్రహం

**బలగం టీవీ, హైదరాబాద్**



ఆసియా కప్ 2023 టైటిల్‌ను టీమ్‌ఇండియా గెలిచినా, ట్రోఫీ మరియు మెడల్స్ ఇంకా భారత క్రికెట్ బోర్డుకు (బీసీసీఐ) అందలేదు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తదితర ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో, పాక్ క్రికెట్ బోర్డ్ (పీసీబీ) చైర్మన్ మోహ్సిన్ నఖ్వీ చేతుల మీదుగా వాటిని తీసుకెళ్లాలని భారత క్రికెటర్లు నిరాకరించడంతో ట్రోఫీ, మెడల్స్ నఖ్వీతోపాటు వెళ్లిపోయాయి. బీసీసీఐ దీనిపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. మంగళవారం వర్చువల్‌గా జరిగిన ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) సమావేశంలో బీసీసీఐ ప్రతినిధులు రాజీవ్ శుక్లా, ఆశిష్ షెలార్ నఖ్వీని ప్రశ్నించారు. బీసీసీఐ వాదన ప్రకారం, ట్రోఫీ ఏ వ్యక్తిగత ఆస్తి కాదు, అది టోర్నీలో విజేత అయిన టీమ్‌ఇండియాకు చెందుతుంది.

నఖ్వీ, ట్రోఫీ, మెడల్స్‌ను బీసీసీఐకు అప్పగించకుండా, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ వ్యక్తిగతంగా ఆఫీసుకు వచ్చి వాటిని తీసుకోవాలని ముందుగా సూచించాడని సమాచారం ఉంది. బీసీసీఐ ఐసీసీపై ఒత్తిడి చూపించి, నఖ్వీపై చర్యలు తీసుకోవాలని, అలాగే ట్రోఫీ చౌర్యం, నియమాల ఉల్లంఘనలపై కూడా గట్టిగా ఆవేదన వ్యక్తం చేసింది. ప్రస్తుతం, ఆసియా ట్రోఫీని నఖ్వీ యూఏఈ బోర్డుకు అప్పగించినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే, టీమ్‌ఇండియాకు ట్రోఫీని ఎలా అందిస్తారనే అంశంపై ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు.

# వరల్డ్ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ అథ్లెట్లకు 2 స్వర్ణాలు

**బలగం టీవీ, హైదరాబాద్**




వరల్డ్ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత అథ్లెట్లు అద్వితీయమైన ప్రదర్శన కనబరించారు. మంగళవారం జరిగిన ఈ క్రీడల్లో జావెలిన్ త్రోలో రెండు బంగారు పతకాలు, ఒక రజతం మరియు డిస్కస్ త్రోలో రజతం సాధించగా, మొత్తం నాలుగు మెడల్స్‌ను భారత్ జీతగించింది. పురుషుల ఎఫ్ 64 కేటగిరీలో సుమిత్ అంటిల్ జావెలిన్‌ను 71.37 మీటర్ల దూరంలో విసరుతూ అగ్రస్థానంలో నిలిచాడు. ఈ త్రోతో తన 2023లో సృష్టించిన ఛాంపియన్‌షిప్ రికార్డ్ (70.83 మీటర్లు)ను కూడా అధిగమించాడు. సుమిత్ ఈ టోర్నీలో పసిడి హ్యాట్రిక్ సాధించాడు.

సుమిత్ అంటిల్ 17 ఏళ్ల వయసులో రోడ్డు ప్రమాదంలో ఎడమ కాలి కోల్పోయి, తన రెజ్లర్ కలను విరమించాల్సి వచ్చింది. అయితే ఆటపై మక్కువ ఎప్పటినుండీ కొనసాగింది. 2017లో పారా అథ్లెట్‌గా కెరీర్ ప్రారంభించిన సుమిత్ జావెలిన్ త్రోలో సత్తా చాటుతూ ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందాడు. పురుషుల ఎఫ్ 44 కేటగిరీలో సందీప్ సంజయ్ సర్గార్ స్వర్ణం సాధించాడు. అతను 62.82 మీటర్ల త్రోతో పతకం గెలిచాడు. మరో జావెలిన్ విసిరే ప్రయత్నంలో 62.67 మీటర్లతో రజతం సాధించాడు. బ్రెజిల్ అథ్లెట్ ఎడినిల్‌సన్ బ్రాంజ్ పతకం అందుకున్నాడు. మహారాష్ట్రకు చెందిన సందీప్ చిన్న వయసులోని ప్రమాదం కారణంగా కాలికి గాయమయ్యాడు. కష్టాలను ఎదుర్కొని పుణెలో డెలివరీ బాయ్‌గా పనిచేస్తూ శిక్షణ కొనసాగించిన అతడు, 2022, 2024 ప్రపంచ పారా గ్రాండ్‌ప్రిల్లో పసిడి సాధించడంతో పాటు, ఇప్పుడు వరల్డ్ పారా అథ్లెటిక్స్‌లో అత్యుత్తమ ప్రదర్శనతో భారతానికి గర్వం అందించారు.




# ధనుష్-కృతి సనన్ జంటగా 'తేరే ఇష్క్ మే'

- టీజర్ విడుదల

**బలగం టీవీ, హైదరాబాద్**

బాలీవుడ్ హిట్ డైరెక్టర్ ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వంలో ధనుష్ ఒక కొత్త సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. 'తేరే ఇష్క్ మే' లో ధనుష్ ఎయిర్‌ఫోర్స్ అధికారిగా కనిపించబోతున్నాడు. కథానాయికగా కృతి సనన్ నటించనున్న ఈ చిత్రానికి సంగీతం ఏఆర్ రెహమాన్ అందిస్తున్నారు. సినిమా హిందీ మరియు తమిళ భాషల్లో, నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా విడుదలైన టీజర్లో ధనుష్ ప్రేమలో మోసపోయిన వ్యక్తిగా కనిపిస్తాడు. ముఖ్యంగా, "నా తండ్రిని దహనం చేయడానికి బనారస్ వెళ్లాను. అప్పుడే నీకోసం కొంత పవిత్ర గంగాజలం తేవాలి అనుకున్నాను. నువ్వు కొత్త జీవితం ప్రారంభించబోతున్నావు కదా. కనీసం నీ పాత పాపలను కడుక్కో" అనే డైలాగ్ టీజర్ హైలైట్‌గా నిలిచింది. సినిమాకు హిమాన్షు శర్మ, నీరాజ్ యాదవ్ కథ అందిస్తున్నారు. నిర్మాణంలో భూషణ్ కుమార్, కృష్ణ కుమార్, ఆనంద్ ఎల్ రాయ్, హిమాన్షు శర్మ సంయుక్తంగా వ్యవహరిస్తున్నారు.

# బిలియనీర్ల క్లబ్‌లోకి తొలిసారి షారుఖ్ ఖాన్

**బలగం టీవీ, హైదరాబాద్**



బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ తొలిసారి బిలియనీర్ల క్లబ్‌లోకి చేరారు. రూ.12,490 కోట్ల నెట్‌వర్త్‌తో ఆయన ధనవంతుల జాబితాలో చోటు సంపాదించారు. హురున్ ఇండియా రిచ్ లిస్ట్ 2025 (14వ ఎడిషన్) ప్రకారం, ఆసియాలో అత్యంత ధనవంతుడిగా ముకేశ్ అంబానీ కుటుంబం నిలిచింది. వారి సంపద రూ.9.55 లక్షల కోట్లతో అగ్రస్థానంలో ఉంది. ఆ తర్వాత గౌతమ్ అదానీ కుటుంబం రూ.8.15 లక్షల కోట్లతో రెండోస్థానంలో, రోష్ని నాదర్ మల్హోత్రా కుటుంబం రూ.2.84 లక్షల కోట్లతో మూడోస్థానంలో నిలిచింది. రోష్ని నాదర్ భారత్‌లో అత్యంత ధనవంతురాలైన మహిళగా పేరుగాంచారు.

నిర్వచించిన వివరాల ప్రకారం, దేశంలో మొత్తం బిలియనీర్ల సంఖ్య 350 దాటింది. 13 సంవత్సరాల క్రితం ఈ జాబితా ప్రారంభమైనప్పటి నుండి బిలియనీర్ల సంఖ్య ఆరు రెట్లు పెరిగింది. మొత్తం బిలియనీర్ల విలువ రూ.167 లక్షల కోట్లుగా ఉంది, ఇది భారత జీడీపీలో సగం తీరుకు సమానం. యువ బిలియనీర్ల సంఖ్య కూడా పెరుగుతున్నట్లు నివేదిక చూపిస్తోంది. పెర్ప్లెక్సిటీ వ్యవస్థాపకుడు అరవింద్ శ్రీనివాస్ 31 ఏళ్ల వయసులో రూ.21,190 కోట్ల సంపదతో దేశంలో అత్యంత యువ బిలియనీర్‌గా నిలిచారు. భారతంలో అత్యంత బిలియనీర్ల నివాస నగరాల్లో ముంబై అగ్రస్థానంలో ఉంది (451 మంది), ఆ తర్వాత న్యూఢిల్లీ (223), బెంగళూరు (116) ఉన్నాయి.

# మన శంకరవరప్రసాద్ నుంచి నయనతార ఫస్ట్ లుక్


**బలగం టీవీ, హైదరాబాద్**




మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా, ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతున్న 'మన శంకరవరప్రసాద్ గారు' చిత్రం నుంచి తాజా అప్‌డేట్ వెలువడింది. ఈ సినిమాలో కథానాయికగా నయనతార నటిస్తుండగా, ఆమె 'శశిరేఖ' అనే పాత్రలో ఫస్ట్ లుక్‌ను మేకర్స్ అధికారికంగా విడుదల చేశారు. దర్శకుడు అనిల్ రావిపూడి సోషల్ మీడియా వేదిక ఎక్స్ ద్వారా లుక్‌ను విడుదల చేస్తూ, దసరా పండగ సందర్భంగా మరో సర్‌ప్రైజ్ కూడా రాబోతుందన్నారు. దీంతో అభిమానుల్లో ఉత్కంఠ మరింత పెరిగింది. ఈ చిత్రంలో విక్టరీ వెంకటేశ్ కూడా ఓ ముఖ్యమైన పాత్రలో నటించడంతో, చిరంజీవి, వెంకటేశ్ వంటి అగ్ర తారల కలయిక సినిమాపై భారీ అంచనాలు సృష్టిస్తోంది. మేకర్స్ తెలిపినట్లుగా, అన్ని కార్యక్రమాలను పూర్తి చేసి, ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తారు.

# మాస్ జాతర' అక్టోబర్ 31న థియేటర్లలోకి

**బలగం టీవీ, హైదరాబాద్**




టాలీవుడ్ యాక్టర్ రవితేజ హీరోగా నటిస్తున్న 'మాస్ జాతర' సినిమాకు చివరికి రిలీజ్ డేట్ ఫిక్స్ అయింది. సామజవరగమన ఫేం భాను బొగవరపు డైరెక్టర్‌గా ఎంట్రీ ఇస్తున్న ఈ చిత్రం గత సంక్రాంతికే విడుదల కావాల్సి ఉన్నప్పటికీ, పలు కారణాల వల్ల వాయిదా పడుతూ వచ్చింది.రవితేజ తానే అభిమానులకు అక్టోబర్ 31న విడుదల ఫిక్స్ అని క్లారిటీ ఇచ్చాడు. ఈ మూవీని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. సంగీతం భీమ్స్ సిసిరోలియో అందిస్తున్నాడు.




# క్రైం-కామెడీలో కొత్త సినిమా 'బా బా బ్లాక్‌షీప్'

**బలగం టీవీ, హైదరాబాద్**

: తెలుగు క్రైం–కామెడీ జోనర్‌లో ప్రేక్షకులను అలరించే కొత్త చిత్రం 'బా బా బ్లాక్‌షీప్' రూపొందుతున్నది. న్యూ ఏజ్ కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందుతున్న ఈ సినిమాను గుణి మంచికంటి దర్శకత్వం వహిస్తున్నారు. లీడ్ రోల్స్‌లో టినను ఆనంద్, ఉపేంద్ర, జార్జ్ మరియన్, అక్షయ్ లగుసాని, విష్ణు, కార్తికేయ, విస్మయ శ్రీ, మాళవి నటిస్తున్నారు. దసరా పండగ సందర్భంగా ఫస్ట్ లుక్ మరియు మోషన్ పోస్టర్‌ను డైరెక్టర్ తరుణ్ భాస్కర్ లాంచ్ చేశారు. ఆరుగురు వ్యక్తులు గన్స్, గోల్డ్ చుట్టూ జరిగే వేట, ముగ్గురు తెలివితేటల నేపథ్యంలో ఒకే రోజు జరిగిన ఘటనల పరిణామాలూ సినిమాకి థ్రిల్ మరియు కామెడీ ఎలిమెంట్లను అందిస్తున్నాయి. చిత్రాన్ని దోనెపూడి చక్రపాణి సమర్పణలో, చిత్రాలయం స్టూడియోపై వేణు దోనెపూడి నిర్మిస్తున్నారు.

# నాగార్జునకు ఢిల్లీ హైకోర్టులో ఊరట

- ఏఐ, డీప్‌ఫేక్ రక్షణకు కీలక మధ్యంతర ఉత్తర్వులు

**బలగం టీవీ, హైదరాబాద్**

ప్రముఖ సినీ నటుడు అక్కినేని నాగార్జునకు ఢిల్లీ హైకోర్టు కీలక మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. పర్సనాలిటీ రైట్స్ రక్షణకు సంబంధించిన ఈ తీర్పు కృత్రిమ మేధ , డీప్‌ఫేక్ టెక్నాలజీలను ఉపయోగించి ఆయన పేరు, స్వరం, ఫొటోలు అనుమతి లేకుండా వాణిజ్య ప్రయోజనాలకు వాడకూడదని స్పష్టం చేసింది.జస్టిస్ తేజస్ కారియా నేతృత్వంలోని ధర్మాసనం, నాగార్జునకు ముందస్తు అనుమతి లేకుండా ఆయన పేరును, స్వరాన్ని వాణిజ్య ప్రకటనల కోసం ఉపయోగించడం నిల్వని ఆదేశించింది. ఏఐ, మెషిన్ లెర్నింగ్, డీప్‌ఫేక్ సాంకేతికతల ద్వారా నాగార్జున గుర్తింపును దుర్వినియోగం చేస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని కోర్టు హెచ్చరించింది. న్యాయ నిపుణులు, ఈ తీర్పు డిజిటల్ యుగంలో సెలబ్రిటీల హక్కుల పరిరక్షణలో ఒక మైలురాయిగా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు.

విచారణ సమయంలో నాగార్జున తరపున సీనియర్ న్యాయవాదులు ప్రవీణ్ ఆనంద్, వైభవ్ గాగ్గర్, వైశాలి మిత్తల్ వాదనలు వినిపించారు. 95 చిత్రాల్లో నటించి, రెండు జాతీయ అవార్డులు గెలిచిన నాగార్జునకు భారీ సోషల్ మీడియా అభిమానులు ఉన్నారని, కొందరు దీనిని దుర్వినియోగం చేస్తూ నకిలీ ప్రకటనలు, అశ్లీల కంటెంట్, టీ–షర్ట్ అమ్మకాలు, యూట్యూబ్ షార్ట్ వీడియోలను వైరల్ చేస్తున్నారని వివరించారు. న్యాయస్థానం వాదనలతో ఏకీభవించి, నాగార్జున వ్యక్తిగత హక్కులకు భంగం రాకుండా చూసేందుకు ఈ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.



# అవికా గోర్ వివాహం

**బలగం టీవీ, హైదరాబాద్**

టెలివిజన్ సీరియల్ 'చిన్నారి పెళ్లికూతురు' ద్వారా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన నటి అవికా గోర్ కొత్త జీవితంలోకి అడుగుపెట్టారు. కొంతకాలంగా ప్రేమలో ఉన్న సామాజిక కార్యకర్త మిలింద్ చంద్వానితో ఆమె వివాహం చేసుకున్నారు. జూన్‌లో నిశ్చితార్థం చేసిన జంట తాజాగా మూడు ముళ్ల బంధంతో ఒక్కటయ్యారు. వివాహ వేడుక ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.